# బాలల ఉన్నతికి గురువులు తోడ్పడాలి

## బాలల దినోత్సవంలో కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): నేటి బాలలే రేపటి భారత పౌరులని, వారి ఉన్నతి కోసం తల్లిదండ్రులు, గురువులు కృషి చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలో మంగళవారం నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. చిన్నారులకు అమ్మ ఒడే ప్రథమ బడి అని, తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుంచే వారికి క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. నేటితరం బాగా చదువుకుంటే రేపటి తరం బాగుంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తర్వాత పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, డీడబ్ల్యూవో విజేత, డీఐవో సులోచనారాణి, డీఈవో వెంకటేశ్వరాచారి, డీపీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పాల్వంచ రూరల్‌లో..

పాల్వంచ రూరల్, నవంబర్ 14: మండల పరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం, పాండురంగాపురం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం యాజమాన్యాలు బాలల దినోత్సవం నిర్వహించాయి. కేశవాపురం పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. జగన్నాథపురం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో కేశవాపురం సర్పంచ్ బాలు, హెచ్‌ఎం చంద్రకళ, జగన్నాథపురం పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, పాండురంగాపురం పాఠశాల హెచ్‌ఎం ఉత్తర కుమారి పాల్గొన్నారు.



చిన్నారులను అభినందిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

### రామవరంలో..

రామవరం, నవంబర్ 14 : రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాల, ధన్బాద్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, పిల్లలు బాగా చదువుకొని దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వీన్ సుల్తానా, లక్ష్మీ, ప్రసన్న, శిరీష, రేష్మా, నీలా, నసీమా, అనీతా, స్వర్ణ, ప్రీతి, ఖాజా విద్యార్థులు పాల్గొన్నారు. ధన్బాద్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఫ్యాన్సీడ్రెస్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్, సమీర్ ఆలీ, నైనిశా పాల్గొన్నారు.



రామవరం : సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో..

### డీఏవీ పాఠశాలలో...

పాల్వంచ, నవంబర్ 14 : కేటీపీఎస్ డీఏవీ పాఠశాలలో బాలల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. రోజువారి అసెంబ్లీ కార్యక్రమాలను ఉపాధ్యాయులుగా చిన్నారులు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కేటీపీఎస్ ఓఅండ్ఎం సీఈ వెంకటేశ్వరరావు విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, కేటీపీఎస్ యాజమాన్యం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




రామవరం : మోడ్రన్ ఇఖ్రాలో..



పాల్వంచ : చిన్నారుల వేషధారణలు

## రేపటి నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ

కొత్తగూడెం టౌన్, నవంబర్ 14: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 16 నుంచి 18 వరకు ఓటర్లకు ఓటరు స్లిప్పులు అందజేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల ప్రియాంక ఆల మంగళవారం తెలిపారు. మంగవారం ఆమె కలెక్టరేట్ నుంచి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 512 పోలింగ్‌కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే ప్రజలు సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఓటరు స్లిప్పులను బూత్ స్థాయి అధికారులు మాత్రమే పంపిణీ చేస్తారన్నారు. తొలుత కలెక్టర్ హైదరాబాద్ ఎన్నికల కార్యాలయం నుంచి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సమావేశాల్లో వెబ్‌కాస్టింగ్ నోడల్ అధికారి సులోచనారాణి, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో సీపీఐ నాయకుల చేరిక

పాల్వంచ, నవంబర్ 14 : పట్టణానికి చెందిన సీపీఐ మాజీ కార్యదర్శి కొమ్మువరపు ఆదాం, సీపీఐ జిల్లా కౌన్సిల్ మాజీ సభ్యురాలు మద్దినేని నాగమణి, త్రిపాటి వెంకటేశ్వర్లు మంగళవారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పాత పాల్వంచలోని తన స్వగృహంలో వారికి వనమా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ నాయకులు కాంపెల్లి కనకేశ్, కనగాల బాలకృష్ణ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వనమా

### టూరిస్టు నాయకులు మాకొద్దు..

# పిలిస్తే పలికే వనమానే ముద్దు

**'గడపగడపకూ వనమా' కార్యక్రమానికి విశేష స్పందన**

**ప్రతి ఇంటి తలుపు తడుతూ ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్లు**



గంగాబిషన్ బస్తీ సెంటర్‌లో మాట్లాడుతున్న కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి, కౌన్సిలర్లు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 14 : ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే వచ్చే టూరిస్టు నాయకులు కొత్తగూడెం నియోజకవర్గానికి అవసరంలేదని, నియోజకవర్గాన్ని, ప్రజానీకాన్ని అంటిపెట్టుకొని కంటికిరెప్పలా కాపాడుకునే బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావునే ఈ ఎన్నికల్లో గెలిపించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మంగళవారం రెండోరోజు పట్టణంలోని ఐదోవార్డు గంగాబిషన్ బస్తీ, ప్యూన్‌బస్తీ, నర్సెస్ క్వార్టర్స్ ఏరియాలో కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు 'గడపగడపకు వనమా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో వృద్ధులు, యువతులు, యువకులు, కుటుంబపెద్దలను కలిసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. పిలిస్తే పలికి సమస్యలను పరిష్కరించే నాయకుడు వనమా అని, అలాంటి అభ్యర్థిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వనమాకే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఇంటికి సన్నబియ్యం, పెన్షన్ల పెంపు, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3000, స్థలం లేనివారికి ఉచితంగా స్థలం పంపిణీ చేసి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థికసాయం, ఆరోగ్యశ్రీ బీమా పరిధిని రూ.15 లక్షలకు పెంచుతున్నట్లు ఓటర్లకు వివరించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు తమ కుటుంబాలకు అందుతున్నాయని, కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తెస్తామని ఓటర్లు వారికి వాగ్ధానం చేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు సాహేరా బేగం, కూరపాటి విజయలక్ష్మి, మోరె రూప, వనచర్ల విమల, అజ్మీరా సుజాత, గుమ్మడెల్లి కళ్యాణి, మాదా సత్యవతి, కౌడగాని పరమేశ్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, పల్లపు లక్ష్మణ్, అంబుల వేణుగోపాల్, యరమల శ్రీనివాసరెడ్డి, పాలోజు సత్యనారాయణచారి, బోయిన విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ యూసుఫ్, పిడుగు శ్రీను, కూరపాటి సుధాకర్, కోసున వాసు, అజ్మీరా పూర్ణ, ఎంఎ రజాక్, గుమ్మడెల్లి దుర్గ, పిల్లి కుమార్, మాదా శ్రీరాములు, పితాని సత్యనారాయణ, మాచర్ల శ్రీనివాస్, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

**WANTED DENTISTS**

★జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥9966108455 & 9160782031.
NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616